# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 26.10.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:137

Sannidhi GROUP

Partner in Ideation, sales & Marketing & Strategic Solution

HOUZBAY
Marketing & Strategic Partner

PRM/KA/RERA/1265/347/PR/170125/007393

Shantika
BALI THEMED VILLA PLOTS

APPROVED RERA APPROVED

Bangalore's Gachibowli Awaits

Promising Micromarket with High Return - Tap into the Booming Growth Story of 2025

@ ₹32 LAKHS ONWARDS*

53 ACRES PLOTS | 51 WORLD-CLASS AMENITIES | 27,000 SQ. FT. CLUBHOUSE



SBI LOAN APPROVED

Bangalore-Chennai Expressway - Less than 2 km | 50 minutes from Bangalore International Airport



Aerial View
Actual Image*



Beach Volleyball Court
Artistic Impression*



Buddha-Centric Water Body
Actual Image*

**Unique Project Amenities Like**- Zen Garden, Beach Volley Ball, Organic-shaped Pool, Cricket Pitch, Thatch Roof Gazebo, Koi Pond , Rock Garden and more

87480 11011 | MALUR, OFF HOSKOTE ROAD, BANGALORE | www.shantika.co.in | Sannidhi GROUP

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్ 30.03.2025 | 24 క్యారెట్లు 89,215.00 | కిలో వెండి 1,07,787.00 | 39 ℃ | సంపుటి:3 | సంచిక:159

www.vishalabharati.com


## విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటనకర్తలకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు. ఈ విశ్వవసు నామ సంవత్సరం రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నాం. నేడు పండుగ సందర్భంగా మా ఆఫీసుకు సెలవు. కావున సోమవారం పత్రిక వెలువడదు.

..పగిల్ల రజని
మేనేజింగ్ డైరెక్టర్





## ప్రకృతి ఒడిలో పరవశించేలా 'శాంతిక' సోయగం

- వీకెండ్ తరహా నివాసానికి అనువుగా బాలి తరహా విల్లా ప్రాజెక్టు
- దక్షిణాది ప్రాంతవాసుల సాంస్కృతిక వారధిగా నిర్మాణం
- బెంగుళూరు-చెన్నయ్ ప్రధాన రహదారికి చేరువలో వినూత్నమైన వెంచర్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, పెట్టుబడికి భరోసానిచ్చేలా ప్రాజెక్టు
- తెలుగు రాష్ట్రాలకు సమీపంలో వరల్డ్ క్లాస్ రీసార్ట్ థీమ్ హోమ్
- ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన ప్రముఖ నిర్మాణ సంస్థ సన్నిధి గ్రూప్

3లో

# రెండు రోజుల్లో రైతు భరోసా



తెలంగాణలో మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడిన ఆయన... హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలిస్తున్నామన్నారు. ఇవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధులు మరో రెండు రోజుల్లో ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.

- 90 శాతం రైతులకు జమ చేస్తాం
- ఇప్పటికే 4 ఎకరాల లోపు వారికి జమ
- 54.74 లక్షల మంది రైతులకు రూ.4666 కోట్లు పంపిణీ
- ఓఆర్ఆర్ చుట్టుపక్కల భూములు మినహా అందరికీ
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశామన్నారు. ఇక్కడ ఎయిర్ పోర్టు వస్తే భద్రాచలం క్షేత్రం మరింత ప్రాచుర్యం పొందుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. యాదాద్రిభద్రాద్రి జాతీయ రహదారితో గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో నిధుల జమపై కీలక నిర్ణయం తీసుకుంది. అర్హులైన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను విడతల వారీగా జమ చేస్తుంది. ఎకరానికి రూ.2000 అదనంగా పెంచి రైతు భరోసా స్కీమ్ అమలు చేస్తుంది. ఇప్పటి వరకు మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు నిధులు విడుదల చేశారు. తాజాగా మరో విడత నిధులను మార్చి 25 విడుదల చేశారు. 3 నుంచి 4 ఎకరాల మధ్య

..మిగతా 4 లో

# విద్యుత్ కోతలు బంద్

- తెలంగాణ సరికొత్త రికార్డు
- హిమాచల్ సర్కారుతో ఒప్పందం
- 2 జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం
- 520 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఇతర రాష్ట్రాల్లో విద్యుత్ ఉత్పతి ప్లాంట్ల ఏర్పాటుతో తెలంగాణ కొత్త చరిత్ర సృష్టించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బిల్డ్ ఓన్ ఆపరేట్ ట్రాన్స్ ఫర్ విధానంలో హిమాచల్ ప్రదేశ్ లో 2 జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి సిద్ధమైనట్లు పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్ లోని షిమ్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ 2 ప్రాజెక్టులకు సంబంధించిన ఒప్పందాన్ని చేసుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో వేగంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని, విద్యుత్ వనరుల విస్తరణకు, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్ తో 520 మెగావాట్ల హైడల్ విద్యుత్ ఒప్పందం చేసుకోవడం గొప్ప ముందడుగు అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రతను పెంచుకునే అంశానికి కట్టుబడి ఉందని వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో

..మిగతా 5 లో



## రాష్ట్రానికి చల్లటి కబురు

- మూడు రోజుల పాటు వర్షా లు
- 40 డిగ్రీలు దాటిని ఎండలు
- హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి

..మిగతా 6 లో

# ఆస్తి పన్ను @ రూ.1000 కోట్లు

- వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు భారీ రెస్పాన్స్
- వడ్డీపై 90 శాతం రాయితీ
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రజలు
- మరో రెండు రోజులు వర్తిస్తుందన్న పురపాలక శాఖ




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను విషయంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. జీహెచ్ఎంసీ లాగే ఆస్తి

..మిగతా 4లో



## ఎవరు అడ్డొచ్చినా వక్ఫ్ బిల్లు ఆగదు

- త్వరలోనే పార్లమెంట్‌లో ఆమోదిస్తాం
- ముస్లిం సమాజం, మేధావులు మద్దతు తెలుపుతున్నారు
- ఎంఐఎం దేశద్రోహ పార్టీ
- అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు
- ప్రజలు, ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మాదే
- కేంద్ర మంత్రి బండి సంజయ్

7 లో



## గ్రామాల్లో మళ్లీ పాత పాలన

- గ్రామ పాలనాధికారులుగా వీఆర్వోలు
- పాతవారికి మళ్లీ అవకాశం
- రెవెన్యూ శాఖ మార్గదర్శకాలు జారీ

6 లో

# దండకారణ్యంలో కాల్పుల మోత
# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- 20 మంది మావోయిస్టులు మృతి
- ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న ఎదురు కాల్పులు
- మూడు నెలల్లో 132 మంది నక్సల్స్ హతం
- నక్సలిజం నిర్మూలనే ధ్యేయంగా కేంద్రం అడుగులు
- అడవులను జల్లెడ పడుతున్న భద్రతా దళాలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో దండకారణ్యం పరిధిలో మరో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. సుక్మా జిల్లా కేర్లపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొగుండా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్ట్‌లు మృతిచెందారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. శనివారం ఉదయం గొగుండ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై సమాచారం అందుకున్న భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పరస్పరం ఎదురుపడిన మావోయిస్ట్‌ల, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నట్టు పోలీసు అధికారులు తెలిపారు. డీఆర్జీ, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు పేర్కొన్నారు. కాగా ఎన్ కౌంటర్ మృతుల్లో మావోయిస్టు అగ్రనేత



జగదీష్ కూడా ఉన్నట్లుగా వెల్లడించారు. బీరామ్ ఊచకోతలో జగదీష్ కీలక నిందిడని ఇతనిపై రూ.25లక్షల రివార్డు ఉందని తెలిపారు. 2023లో దంతేవాడ

..మిగతా 5 లో



## మయన్మార్‌లో విధ్వంసం

- భూకంప ధాటికి 1644 మంది మృతి
- 5000 మందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- మయన్మార్‌కు అండగా ఉంటామన్న భారత్

7 లో

# ప్రకృతి ఒడిలో పరవశించేలా 'శాంతిక' సోయగం




Chaganti Chandra Sekhar Reddy
Founder
Bangalore Sannidhi Group Head

M Venu Gopal Reddy
Founder




- వీకెండ్ తరహా నివాసానికి అనువుగా బాలి తరహా విల్లా ప్రాజెక్టు
- దక్షిణాది ప్రాంతవాసుల సాంస్కృతిక వారధిగా నిర్మాణం
- బెంగుళూరు-చెన్నయ్ ప్రధాన రహదారికి చేరువలో వినూత్నమైన వెంచర్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో, పెట్టుబడికి భరోసానిచ్చేలా ప్రాజెక్టు
- తెలుగు రాష్ట్రాలకు సమీపంలో వరల్డ్ క్లాస్ రీసార్ట్ థీమ్ హోమ్
- ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన ప్రముఖ నిర్మాణ సంస్థ సన్నిధి గ్రూప్

విశాలభారతి, హైదరాబాద్ :

ప్రకృతి పర్యాటక కేంద్రంగా, అరేబియా సముద్రంతో కూడిన బాలి అందాలను ఇప్పుడు చెన్నయ్‌బెంగుళూరు రహదారికి చేరవలోనే ఆస్వాదించవచ్చు. పచ్చని అడవులు, అద్భుతమైన పర్వతాలు, ఝలఝుల ప్రవహించే నీటిధారలు, అద్భుతమైన జలపాతాలు, భువిపై వెలిసిన ప్రకృతి సోయాగాలతో నిండిన భూతల స్వర్గంగా లాంటి అనుభూతిని ఇక్కడే పొందవచ్చు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు అంతర్జాతీయ పర్యాటక కేంద్రం పర్యటించిన అనుభూతిని అందించేలా ప్రముఖ నిర్మాణ సంస్థ సన్నిధి గ్రూప్ వినూత్న రీతిలో విల్లా ప్రాజెక్టును చేపట్టింది. ప్రకృతి ఒడిలో ప్రశాంతమైన జీవనాన్ని ఆస్వాదించేలా ఈ సంస్థ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో శాంతికా పేరిట బాలీ తరహా విల్లా ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఇటీవల వీకెండ్ తరహా విల్లా ప్రాజెక్టులకు విశేషమైన ఆదరణ ఉన్న తరుణంలో అందరికీ అందుబాటులో ఉండేలా, వరల్డ్ క్లాస్ టూరిజం అనుభూతిని కుటుంబం మొత్తానికి అందించేలా ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న సన్నిధి గ్రూప్ శాంతిక ప్రాజెక్టు విశేషాలతో ఈ వారం రియల్ టాక్.

ప్రముఖ నిర్మాణ సంస్థ సన్నిధి గ్రూప్ లగ్జరీయస్ విల్లా ప్రాజెక్టు శాంతికతో తూర్పు బెంగళూరులోని మలూర్ సమీపానికి బాలి తరహా ప్రశాంతమైన, అందమైన ప్రకృతి దృశ్యాలను తీసుకువస్తోంది. 53 ఎకరాలలో విస్తీర్ణంలో ఈ విలాసవంతమైన నివాస ప్రాజెక్టులో 613 లగ్జరీ విల్లా ప్లాట్లను అందిస్తోంది. 1200 చదరపు అడుగుల నుంచి 2400 చ. అడుగుల విస్తీర్ణంలో ఉండే సువిశాలమైన లగ్జరీ విల్లాలను రూ. 32లక్షల ప్రారంభ ధరతో అందిస్తోంది. కంటి చూపునకు తాకని పచ్చని సోయాగాలు, ఆహ్లాదకరమైన జల ప్రవహాల సవ్వడులు, పక్షుల కిలకిల రావాలు వింటూ ఉరుకుల పరుగుల జీవితానికి స్వస్తి చెప్పేలా ప్రశాంతమైన విడిది కేంద్రం లాంటి నివాసాలను మార్కెట్లోకి తీసుకువస్తోంది.

**రా.. రమ్మంటున్న విలాసవంతమైన నివాసాలు**

చుట్టూ పచ్చని చెట్లు, తోటలు, జలప్రవాహలతో ప్రకృతి సోయగాలతో విలాసవంతమైన నివాస కేంద్రంగా శాంతికను చేపట్టింది. ప్రశాంతమైన జీవన విధానాన్ని అందించేలా, ప్రకృతిలో కలిసిపోతూ అత్యున్నత స్థాయి జీవితాన్ని అందించేలా సన్నిధి గ్రూప్ శాంతిక ప్రాజెక్టును చేపట్టింది. బాలి తరహా వాస్తు, నిర్మాణ శైలితో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ఆధునిక సౌకర్యాలకు, అంతర్జాతీయ ప్రమాణాలకు నెలవుగా తీర్చిదిద్దుతోంది. సుస్థిరమైన జీవితాన్ని కోరుకుంటూ ప్రశాంతమైన జీవనశైలిని కోరుకునే వారికి అనువైన ఏకోలాజికల్ రెసిడెన్షియల్ హబ్‌గా నిర్మాణం చేస్తోంది. గజిబిజి బతుకుల నడుము, కాంక్రీట్ జంగిల్‌లో కంటికి కనిపించిన పచ్చందాలను, పరిశుద్ధమైన వాతావరణమే దూరమైన నగరజీవికి పునర్జీవం పోసేలా సన్నిధి గ్రూప్ శాంతికాను నిర్మిస్తోంది. చుట్టూ విశాలమైన ఖాళీ స్థలంతో, ధారాళంగా సూర్యరశ్మి ప్రసరిస్తూ, స్వచ్ఛమైన గాలి ప్రతి ప్లాట్ చుట్టూ ఆలుముకునేలా డిజైన్ చేశారు. ఈ వెంచర్‌లో నివాసం ఉండే ప్రతి ఒక్క జీవి కూడా ప్రశాంతమైన అనుభూతినిచ్చేలా చేపట్టింది. ప్రకృతితో ఒడిలో సుస్థిరమైన జీవనశైలిని అందిస్తూ పర్యావరణ అనుకూల లక్షణాలను ఈ అభివృద్ధి కలిగి ఉంటుంది. విస్తారమైన పచ్చదనం, ప్రకృతి అందాలు నిండి ఉండే బాలికి ఏమాత్రం తీసిపోని విధంగా సౌకర్యాలను కలిగిన శాంతికా ప్రకృతి ప్రేమికులను రా.. రమ్మని ఆహ్వానిస్తోంది.

**అరుదైన నివాస కేంద్రంగా శాంతికా**

తూర్పు బెంగళూరులోని మలూర్ నడిబొడ్డున విలాసం, ప్రకృతి సొబగులతో కూడిన ఆధునాతన సౌకర్యాలతో నిండిన శాంతికా అరుమైన నివాస కేంద్రంగా మారనుంది. బాలి తరహా డిజైన్, ప్రపంచస్థాయి పర్యాటక అనుభూతినిచ్చేలా సౌకర్యాలతో అసాధారణమైన జీవనానుభూతులను సొంతం చేసుకోవాలనే వారికి ఇదొక సరైన వేదికగా మారనుంది. కాంక్రీట్ జంగిల్ లాంటి నగరం నుంచి దూరంగా, ప్రశాంతమైన విహారయాత్ర చేసిన అనుభూతిని శరవేగంగా విస్తరిస్తున్న మలూర్ సమీపంలోనే సొంతం చేసుకోవడానికి శాంతిక సరైన



వేదిక కానుంది. అత్యుత్తమమైన ప్రకృతి అందాలను మిళితం చేసుకుని, ప్రత్యేకమైన జీవనాన్ని అందించేలా సన్నిధి గ్రూప్ నిర్మిస్తోంది. బెంగళూరు చుట్టుపక్కల, తెలుగు రాష్ట్రాల నుంచి సులభంగా చేరుకునేలా ఈ ప్రాజెక్టును చెన్నయ్‌బెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వేకి కొద్ది దూరంలోనే నిర్మిస్తోంది. సిలికాన్ వ్యాలీగా ఆఫ్ ఇండియాగా పిలిచే బెంగళూరు నగరం నుంచి సులభంగా చేరకునే వీలుండగా, మాలూర్ రైల్వే స్టేషన్ సమీపంలో బెంగళూరులోని ఇతర ప్రాంతాల నుంచి ప్రధాన రహదారుల ద్వారా ఈ ప్రాజెక్టు అనుసంధానం చేయబడింది. మెట్రో నగరాలకు సమీపంలో, నర్సపురా, జక్కసంద్ర వంటి ముఖ్యమైన పారిశ్రామిక కారిడార్‌కు దగ్గరగా ఉండటంతో... ఈ రంగాలలో ఉపాధి పొందే వారందరికీ అనువైన లగ్జీరియస్ రెసిడెన్షియల్ టౌన్‌షిప్‌గా శాంతిక ప్రాజెక్టు మారింది.

**ప్రపంచ స్థాయి సౌకర్యాలు...**

శాంతిక రెసిడెన్షియల్ ప్రాజెక్టును సాదాసీదా నివాసప్రాంతంగా తీర్చిదిద్దడం లేదు. అంతకు మించి అనుభూతినిచ్చే ప్రపంచ స్థాయి సౌకర్యాలు, అంతర్జాతీయ టూరిజం హబ్‌లో అనుభూతులను పంచేలా నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రకృతి ఒడిలో సేదతీరుతూ ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా విశ్రాంతి గృహాలను సన్నిధి గ్రూప్ అందిస్తోంది. గేటెడ్ కమ్యూనిటీలకు గుండెకాయలాంటి క్లబ్ హౌజ్‌ను వైవిధ్యమైన ఏకో ఫ్రెండ్లీ నిర్మాణ శైలిలో నిర్మిస్తూ... జిమ్, వినోదాన్ని పంచే ఒక మినీథియేటర్, విందు, సమావేశాల కోసం మల్టీ పర్పస్ హాల్, అవుట్ డోర్ ఔత్సాహికుల కోసం విశాలమైన గ్రౌండ్, సైక్లింగ్ టాక్, అందంగా అలంకరించబడిన ఎవెన్యూ ప్లాంటేషన్ మొక్కల నడుమ సేద తీరేలా ఓపెన్ స్పేస్ కేంద్రాలను నిర్మిస్తోంది. అదేవిధంగా మెడిటేషన్ డెక్‌తోపాటు, ప్రశాంతమైన వాతావరణంలో ప్రకృతి పంచే కిలకిల రావాల నడుమ సేంద్రీయ సాగు చేయబడిన తోటల నుంచి నివాసితులే అవసరమైన తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు వంటి నిత్యావసరమైన ఆహార ఉత్పత్తులను అందిస్తోంది. ఇక పిల్లల కోసం ప్లే గ్రౌండ్స్, పెట్ లవర్స్ కోసం పేట్ పార్క్, యాంపి థియేటర్, ప్రణాళికబద్ధంగా డెవలప్ చేసిన ఎంటర్ టైన్‌మెంట్ జోన్లతో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన జీవనశైలిని పెంపొందించేలా ఈ ప్రాజెక్టును సన్నిధి గ్రూప్ చేపడుతోంది.

**పెట్టుబడితో సంపదకు నాంది...**

ప్రశాంతమైన నివాస కేంద్రంగా ఆకట్టుకునేలా నిర్మిస్తున్నా... ఇది నమ్మకమైన పెట్టుబడితో సంపదను వృద్ధి చేసే వేదికగా నిర్మిస్తోంది. బెంగళూరు సమీపంలో ప్రీమియం ప్లాట్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ క్రమంలో వ్యూహాత్మక స్థానం, ఉన్నతమైన సౌకర్యాలతో కలిపి, ఈ లగ్జరీ విల్లా ప్రాజెక్టును డెవలప్ చేస్తుంది. పారిశ్రామిక ప్రాంతాలకు సమీపంలో, మెరుగైన మౌలిక సదుపాయాలతో నిండిన ప్రాంతంలో ఉండటంతో రాకెట్ వేగంతో ఆస్తి విలువ పెంచుకునే సామర్థ్యంతో చేపట్టింది. శాంతికలోని విలాసవంతమైన విల్లా ప్లాట్లు ప్రకృతి, ప్రశాంతతకు ప్రాధాన్యతనిచ్చే ప్రతి ఒక్కరికి కలల భవంతులు కలిగిన వేదికను సన్నిధి గ్రూప్ అందిస్తోంది. అద్భుతమైన మౌలిక సదుపాయాలు, సురక్షితమైన వాతావరణం, పుష్కలమైన సౌకర్యాలతో శాంతిక దైనందిన విలాసవంతమైన జీవనానికి చిరునామాగా నిలుస్తోంది.

**తెలుగు రాష్ట్రాల ప్రజలకు అనువుగా...**



చెన్నయ్‌బెంగుళూరు పారిశ్రామిక కేంద్రాల్లో నివాసం ఉండే జనాలతోపాటు, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అనువుగా సంప్రదాయాలు కలగలిసి ఉండేలా గేటెడ్ కమ్యూనిటీగా శాంతికా నిలవనుంది. ఈ ప్రాంతం విద్యా, ఉద్యోగ, ఉపాధి, పారిశ్రామిక కేంద్రాలకు సమీపంలో ఉండటంతో పాటు చెన్నైబెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే ద్వారా సులభంగా రాకపోకలు సాగించే వీలు ఉంది. రూ. 32లక్షల నుంచి ప్రారంభమయ్యే ధరలతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఇదొక గొప్ప పెట్టుబడిగా మారనుంది. పారిశ్రామిక వృద్ధితో దూసుకుపోతున్న మలూర్ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది నిపుణులను ఆకట్టుకోనుంది. దీనికి తోడు ప్రముఖ విద్యాసంస్థలు, మెరుగైన ఆరోగ్యానికి అనువైన వైద్య సౌకర్యాలు కలిగిన ప్రాంతానికి చేరువగా ఉండటంతో... దైనందిన జీవితంలో విలాసంతోపాటు, సకల సదుపాయాలు నిండిన ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఉండటంతో కేవలం తెలుగు రాష్ట్రాల ప్రజలకు మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాలను ప్రజలను కూడా ఆకట్టుకునేలా శాంతిక గుర్తింపును సొంతం చేసుకుంటున్నది.

**నమ్మకమైన నిర్మాణాలకు సన్నిధి చిరునామా...**

నిర్మాణ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎం వేణుగోపాల్ రెడ్డి, చాగంటి చంద్రశేఖర్ రెడ్డి వ్యవస్థాపకులుగా నిర్వహిస్తున్న సన్నిధి గ్రూప్ కర్ణాటక, తెలుగు రాష్ట్రాల పరిధిలో ఎన్నో రెసిడెన్షియల్ ప్రాజెక్టులను చేపట్టింది. ఇప్పటివరకు 25 ప్రాజెక్టులను చేపట్టగా... 2500 ఎకరాల విస్తీర్ణంలో ఓపెన్ ప్లాట్లను డెవలప్ చేసింది. 26వేల కొనుగోలుదారుల సొంతింటి కలను సాకారం చేసిన సన్నిధి గ్రూప్ వ్యూహాత్మక ప్రాంతంలో నాణ్యత ప్రమాణాల్లో ఏమాత్రం రాజీ పడకుండా, విలాసవంతమైన జీవనానికి అనువుగా ఉండే సుస్థిరమైన గృహ సముదాయాలను నిర్మించడంలో సన్నిధి చిరునామాగా నిలుస్తోంది. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ సమీపంలో 80 ఎకరాల విస్తీర్ణంలో ఆదిత్య ఐశ్వర్య ప్రాజెక్టు ఇప్పటికే పూర్తి చేసింది. షాద్ నగర్ సమీపంలో 93 ఎకరాల పరిధిలో ఓపెన్ ప్లాట్లను విక్రయించగా, నవాబ్ పేట్, శంకర్ పల్లి సమీపంలో 50 ఎకరాల్లో హౌజింగ్ ప్రాజెక్టును చేపట్టింది. అదేవిధంగా సదాశివపేట్‌లో 96ఎకరాలు, పిలేరు, వింజమూరులో 78 ఎకరాల విస్తీర్ణంలో ఓపెన్ ప్లాట్ల వెంచర్లను విజయవంతంగా పూర్తి చేసింది. ఇక మలూరు కేంద్రంగా చేపట్టిన శాంతికా బెంగుళూరు బిజినెస్ హెడ్‌గా చాగంటి చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో... 53 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన బాలి తరహా రీసార్ట్ థీమ్ టూరిజం ప్రాజెక్టు సన్నిధి సంస్థకు మరో మైలురాయిలా నిలిచేలా నిర్మిస్తోంది. దీంతోపాటు, సదాశివపేట్‌లో 150 విస్తీర్ణంలో హౌజింగ్ ప్రాజెక్టు, షాద్ నగర్ కేంద్రంగా సుకేతన, హైదరాబాద్ సమీపంలో సహస్ర, మూడు ఎకరాల విస్తీర్ణంలో ఆకృతి పేరిట రెసిడెన్షియల్ ప్రాజెక్టులను నిర్మిస్తోంది.

**శాంతికా విశేషాలెన్నో....**

- 53 విస్తీర్ణంలో బాలి తరహా 613 విలాసవంతమైన, పర్యావరణహితమైన వాతావరనంతో కూడిన విల్లా ప్లాట్లు
- ఇండోర్ టెన్నిస్ కోర్టు, గోల్ఫ్ కోర్సు, క్రికెట్, మినీ ఫుట్ స్టేడియం, మెడిటేషన్ డెక్, ఓపెన్ యాంపీ థియేటర్, మినీ థియేటర్‌తో 27వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే క్లబ్ హౌజ్, మల్టీపర్పస్ హాల్, ఇలా 50కిపైగా అమెనిటీస్‌తో కూడిన శాంతిక ప్రాజెక్టును సన్నిధి గ్రూప్ చేపడుతోంది.
- పచ్చని ప్రకృతి ఒడిలో తోటలు, రెయిన్ బో గార్డెన్లు, స్టార్ గేజింగ్, క్యాంపింగ్, పండ్ల తోటలు, ఔషద మొక్కలు, పశు సంపదకు నిలయంగా శాంతిక నిలవనుంది.
- 1600 చదరపు అడుగుల నుంచి 3600 అడుగుల విస్తీర్ణంలో ఉండే విల్లా ప్లాట్లను అందుబాటు ధరల్లో అందిస్తోంది.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
30.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4



## సన్న బియ్యం పంపిణీని గట్టు శ్రీనివాస్‌కు ఆహ్వానం



**సూర్యాపేట,విశాలభారతి:**

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొను సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవానికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన గట్టు శ్రీనివాస్ కు శనివారం రెవెన్యూ అధికారులు ఆయన నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంవత్సర కాలంలో ప్రజా రంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఇన్ని రోజులుగా దొడ్డు బియ్యం తింటున్న ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కి లాంఛనంగా శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**విశాలభారతి,భీమదేవరపల్లి :**

మండలంలోని రాంనగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు శనివారం వంగర ప్రభుత్వ వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రూబీనా మాట్లాడుతూ, వేసవికాలంలో కూలీలకు వడదెబ్బ, అస్వస్థతకు గురికాకుండా ప్రభుత్వం తరపున ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నామని, కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గాజుల స్వరూప, ఆశా కార్యకర్త బొంకూరి అన్నపూర్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## లారీ ఢీకొట్టడంతో యువతి దుర్మరణం






**విశాలభారతి,ఎల్కతుర్తి:**

లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ విద్యార్థిని మరణించింది. ఈ ఘటన ఎల్కతుర్తి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రవీణ్ కుమార్ అందించిన వివరాల ప్రకారం ప్రకారం.. హసన్ పర్తి గ్రామానికి చెందిన కీర్తి అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసి ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుంది. విధులు ముగించుకుని స్కూటీపై తిరిగి ఇంటికి వెళ్తుతుండగా, శాంతినగర్ సమీపంలో లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో స్కూటీ ఒకవైపు దూరంగా పడగా కీర్తి కాళ్లపై నుంచి లారీ వెళ్ళింది. ఆమె రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. హుటాహుటిన ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా కీర్తి తండ్రి రాజు ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. కీర్తి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ రంజాన్

- **ఈద్గా ఏర్పాట్లు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన కొప్పుల వేణారెడ్డి**

**సూర్యాపేట,విశాలభారతి:**

ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనగాం రోడ్డు వెళ్లే సమీపంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూరంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా




ఉండేందుకు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం మత పెద్దల సలహాలతో రూట్ మ్యాప్ ఏర్పాటు చేశారు.ఈ యొక్క రూట్ మ్యాప్ సూర్యాపేట పట్టణం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్, పోస్ట్ ఆఫీస్, కోర్టు చౌరస్తా, ఎస్వీ కాలేజ్ గుండా ఈద్గాకు వెళ్లి ప్రార్థన అనంతరం అంజనీపురి కాలువ నుండి తిరిగి వెళ్లాలని తెలిపారు. ఈద్గాకు వెళ్లే మార్గాలను,ఈద్గాను పరిశీలించి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని పోలీసు వారికి పలు సూచనలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ రంజాన్ అని ఈ నెల లో మరొక విశేషం అత్యధిక దానధర్మాలు చేయడం... సంపాదన పరులైనవారు,సంపన్నులైనవారు రంజాన్ నెలలో జకాత్ అచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని జకాత్ అని అంటారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ కౌన్సిలర్ జహీర్, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, నాగుల వాసు, బొజ్జ సంజయ్, చంచెల నిఖిల్ నాయుడు,ముస్లింలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దామెర గ్రామ యువకులు బిజెపిలో చేరిక

**విశాలభారతి,ఎల్కతుర్తి:**

మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి రాష్ట కౌన్సిల్ సభ్యులు లక్కీ రెడ్డి తిరుమల రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్, పోలు నరేష్. చదిరం రాకేష్ బొక్కలపాటి కుమారస్వామి. మంతుర్తి తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు




## రెండు రోజుల్లో రైతు భరోసా



**తరువాయి భాగం**

వ్యవసాయ భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేందుకు రూ.200 కోట్లు విడుదలైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు విడతలుగా ఏడాదికి ఎకరానికి రూ.12,000 చొప్పున రైతు భరోసా నిధులు జమ చేస్తుంది. జనవరి 26, 2025 నుంచి అమలు చేస్తున్న ఈ పథకంలో ఇప్పటి వరకూ 54.74 లక్షల మంది రైతులకు రూ.4666 కోట్లకు పైగా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. తాజాగా 4 ఎకరాల లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు నేరుగా జమ చేశారు. సాంకేతిక కారణాలతో కొంతమంది రైతుల బ్యాంకు ఖాతాలో నగదు జమకాలేదు. ఈ సమస్యలను పరిష్కరించి మార్చి 25న రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశారు.

## ఆస్తి పన్ను @ రూ.1000 కోట్లు



**తరువాయి భాగం**

పన్నుపై వడ్డీలో 90 శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడం వల్ల ఆస్తిపన్నుకు సంబంధించిన వసూళ్లు రూ.1000 కోట్లు దాటింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలక శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. తెలంగాణలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఇప్పటిదాకా రూ.1010 కోట్ల వరకు ఆస్తిపన్ను వసూలైందని తెలిపింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వాళ్లకే ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలక శాఖ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే మార్చి 30,31న సెలవులు ఉన్నప్పటికీ ప్రజల ఆస్తి పన్ను చెల్లించవచ్చని పేర్కొంది. రెండు మూడు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించి వడ్డీపై 90 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని పురపాలక శాఖ సూచనలు చేసింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
30.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# దండకారణ్యంలో కాల్పుల మోత

తరువాయి భాగం

పేలుడులో జగదీష్ సూత్రధారిగా ఉన్నాడని పేర్కొన్నారు. దంతేవాడ పేలుడు ఘటనలో 10 మంది జవాన్లు, ఓ డ్రైవర్ మృతి చెందారని గుర్తు చేశారు.సంఘటనా స్థలం నుంచి 20 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. పెద్ద సంఖ్యలో ఏకే47 రైఫిల్స్ తోపాటు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్‌ఎల్‌ఆర్), ఇన్సాస్, రాకెట్ లాంచర్, బరెల్ గ్రనేడ్ లాంచర్ (బీజీఎల్)లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.

మూడు నెలల్లోనే 130మందికి పైగానే హతం ఈ ఏడాది చత్తీస్ గఢ్ లో మూడు నెలల్లోనే వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 130 మందికిపైగా మావోయిస్టులు మృతిచెందారు. ఒక్క బస్తర్ ప్రాంతం (బిజపుర సహా ఏడు జిల్లాలు) లోనే 116 మంది చనిపోయారు. గతవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 30 మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజం నిర్మూలించాలన్న కేంద్ర ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా భద్రత బలగాలు దూసుకెలుతున్నాయి.



### మావోయిస్టుల ఐఈడీకి ఇద్దరు చిన్నారులు బలి

భద్రత బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలిన ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందగా.. మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. బీజాపూర్ పోలీసుల కథనం మేరకు అటవీ ప్రాంతంలోకి వెళ్లే మార్గంలో మావోయిస్టులు గతంలో ఐఈడీ అమర్చారు. అడవిలో పండ్లు ఏరుకునేందుకు తన పిల్లలతో కలిసి వెళ్లిన మహిళ తిరిగి ఇంటికి వస్తుండగా.. అనుకోకుండా దానిపై కాలు వేయడంతో ఒక్కసారిగా అది పేలిపోయింది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు ఆమెను దగ్గరలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.



# విద్యుత్ కోతలు బంద్

తరువాయి భాగం

ప్రతిపాదిత ప్రాజెక్టులు సెలి(400 మెగా వాట్లు), మియార్(120 మెగావాట్లు) స్వచ్ఛమైన, ఆర్థికంగా మేలైన, విశ్వసనీయమైన విద్యుత్తును అందించడంలో ఉపకరిస్తాయని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. గ్రీన్ పవర్. థర్మల్ పవర్ తో పోల్చినప్పుడు హైడల్ పవర్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని, అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉండగా హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తుందని వివరించారు.

హిమాచల్ ప్రదేశ్ హిమాలయ పరివాహక నదులతో నిండి ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతరం హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని తెలిపారు. హిమాచల్ తో పోలిస్తే దక్షిణ భారతదేశ నదులపై హైడల్ విద్యుత్ ఉత్పత్తి కాలం పరిమితంగా ఉంటుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ సహజ వనరులను వినియోగించుకుని తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, నమ్మకమైన, పర్యావరణ హిత విద్యుత్ ను అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ ఒప్పందం ముందుకు తీసుకెళుతుందని వ్యాఖ్యానించారు.

ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్కో నామినేషన్ విధానంలో చేపట్టనుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ పవర్ వాటాను పెంచేందుకు నిరంతరం కృషి చేస్తోందని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంలో తోడ్పాటును అందించడమే కాకుండా హిమాచల్ ప్రదేశ్ హైడ్రో ఎలక్ట్రిక్ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సహాయపడుతుందని తెలిపారు.

ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ, జెన్కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేశ్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి తదితరులు పాల్గొన్నారు.









విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
30.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


# గ్రామాల్లో మళ్లీ పాత పాలన

**విశాలభారతి, స్టేట బ్యూరో:**

రాష్ట్రవ్యాప్తంగా 10,954 మంది గ్రామ పాలనాధికారుల (జీపీవో)ను నియమించడానికి కసరత్తు వేగవంతమైంది. వారం రోజుల క్రితం ఈ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయగా ఇప్పుడు అర్హులైనవారిని నియమించేందుకు రెవెన్యూ శాఖ మార్గదర్శకాలను జారీచేసింది. గతంలో వీఆర్వో (విలేజ్ రెవెన్యూ ఆఫీసర్)లుగా, వీఆర్ఏ (విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్)లుగా పనిచేసినవారిని ఈ పోస్టుల్లో నియమించనున్నది. ఇంటర్మీడియట్ చదివి ఐదేండ్ల పాటు గతంలో వీఆర్వోలుగా, వీఆర్ఏలుగా పనిచేసినవారికి లేదా డిగ్రీ పాసైనవారికి అర్హత ఉంటుందని రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. గతంలో వీఆర్వో, వీఆర్ఏగా పనిచేసి ప్రస్తుతం రెగ్యులరైజ్ అయ్యి ఇతర శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ తదితర పోస్టుల్లో పనిచేస్తున్నవారి నుంచి ఆప్షన్లు తీసుకోవాలని నిర్ణయించింది. నియామక ప్రక్రియ పూర్తిగా సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్) పర్యవేక్షణలో జరుగుతున్నా జిల్లా కలెక్టర్లు చేపట్టనున్నారు. గ్రామ పాలనలో భాగంగా వారు నిర్వర్తించాల్సిన విధులపై కూడా మార్గదర్శకాల్లో నవీన్ మిట్టల్ క్లారిటీ ఇచ్చారు. గ్రామ లెక్కలను పకడ్బందీగా నిర్వహించడం, వివిధ రకాల ధృవీకరణ పత్రాలను జారీ చేసే ముందు తనిఖీలు చేపట్టడం, ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై విచారణ జరపడం చేస్తారు.



చెరువులు, కుంటలు, నీటి తావుల పరిరక్షణకు చర్యలు తీసుకోవడం, భూవివాదాలపై దర్యాప్తు జరిపి సర్వేయర్లకు సహకరించడం, విపత్తుల సమయాల్లో అత్యవసర సేవల్లో పాల్గొనడం.. ఇలాంటివన్నీ నిర్వర్తించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలకు అర్హత ఉన్న లబ్ధిదారుల్ని గుర్తించడం, ఎన్నికల విధుల్లో పాల్గొనడంతో పాటు ప్రొటోకాల్ డ్యూటీల్లో పాలుపంచుకోవడం, గ్రామంతో పాటు క్లస్టర్, మండల స్థాయిలో వివిధ విభాగాల మధ్య సమన్వయ బాధ్యతలు నిర్వర్తించడం, ఇవి కాక తాసీల్దార్ మొదలు కలెక్టర్, సీసీఎల్ఏ వరకు అప్పజెప్పిన బాధ్యతలను చూడడం.. ఇవి కూడా వారి విధుల్లో ఉండేవని వివరించారు. గ్రామ పాలనాధికారి పోస్టుకు అర్హత కలిగినవారిని గుర్తించిన తర్వాత విధుల్లో వారి సామర్థ్యాన్ని గుర్తించడానికి స్క్రీనింగ్ టెస్ట్ జరగనున్నది. పైన పేర్కొన్న విధుల్లో వారికి ఉన్న అనుభవాలను కలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారు. నియమితులయ్యేవారి సర్వీసు నిబంధనలను సీసీఎల్ఏ త్వరలో ఖరారు చేయనున్నది. ప్రస్తుతం వేర్వేరు విభాగాల్లో పనిచేస్తున్న వీఆర్వో, వీఆర్ఏలు తీసుకుంటున్న పే స్కేల్ ఇకపైన గ్రామ పాలనాధికారి పోస్టుకూ వర్తిస్తుందని, కానీ వారి గత సర్వీసు మాత్రం లెక్కలోకి రాదని పేర్కొన్నారు.



# రాష్ట్రానికి చల్లటి కబురు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అత్యధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు బయటకు వచ్చే పరిస్థితులు లేవు. ఏ జిల్లాలో చూసినా ఉష్ణోగ్రతలు అధిక మొత్తంలో నమోదు అవుతున్నాయి. ఏప్రిల్, మే నెలలో దంచికొట్టాల్సిన ఎండలు.. మార్చి నెలలో మాడు పగిలేలా చేస్తున్నాయి. ఈ సమయంలో హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. తెలంగాణలో ప్రజలు ఎండల నుండి ఉపశమనం పొందేందుకు కొద్ది రోజుల తర్వాత వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలకిపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఎండల కారణంగా ప్రజలు ఇంట్లో నుంచి భయటకు రాలేకపోతున్నారు. అయితే హైదరాబాద్ వాతావరణ శాఖ ఏప్రిల్ 2, 3, 4 తేదీల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. తెలంగాణలో వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో.. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉష్ణోగ్రతలు మరింత పెరిగిపోతున్నాయి. ఇలాంటి సమయంలో హైదరాబాద్ వాతావరణ శాఖ ఈ తేలికపాటి వర్షాల ప్రకటనతో ప్రజలకు కొంత ఊరట కలిగిస్తుంది. రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 23 డిగ్రీలు పెరిగే అవకాశముందని అంచనా వేసింది. ఇటీవల కురిసిన అకాల వర్షాలు మిశ్రమ ప్రభావాన్ని చూపించాయి. వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట నష్టం అధికంగా చోటు చేసుకుంది. రైతులు పంటల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే ఏపీలో కూడా ఉంటే ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాకు అమరావతి వాతావరణ కేంద్రం రెయిన్ అలర్ట్ ఇచ్చింది. అంతర్గత కర్ణాటక నుంచి దక్షిణ తమిళనాడు వరకు ఉన్న ద్రోణి దీనికి కారణం అని పేర్కొంది.













# ఎవరు అడ్డొచ్చినా వక్ఫ్ బిల్లు ఆగదు

- త్వరలోనే పార్లమెంట్‌లో ఆమోదిస్తాం
- ముస్లిం సమాజం, మేధావులు మద్దతు తెలుపుతున్నారు
- ఎంఐఎం దేశద్రోహ పార్టీ
- అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు
- ప్రజలు, ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మాదే
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఒవైసీ వంటి వారు వంద మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆపలేరని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఒవైసీ తాత వచ్చినా ఈ బిల్లు ఆగదని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ముస్లిం సమాజం, మేధావులు వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్క ఒవైసీ వస్తే బిల్లు ఆగుతుందా అని ఆయన ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తామని చెప్పినప్పుడు తనకు కరీంనగర్‌లోని పేదవాడు గుర్తుకు వచ్చాడని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టు కాంప్లెక్సులోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం కేంద్ర సహాయ మంత్రి రూ. 15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ, వక్ఫ్ బోర్డు బిల్లుపై మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ బిల్లును మతపరమైన కోణంలో చూడటం సరికాదని బండి సంజయ్ అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు పేరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తనకు తెలుసని అన్నారు. కరీంనగర్‌లో ఒక పేద వ్యక్తి ఇల్లు నిర్మించుకుంటే, అది వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అధికారులు అనుమతులు రద్దు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి తాత ముత్తాతలు కూడా అదే ఇంట్లో నివసించారని తెలిపారు. ఈ బిల్లుకు మతం రంగు పులిమి కొందరు కుహనా లౌకికవాదులు, ఒవైసీ అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కోసం తాను ఎన్నో పోరాటాలు చేశానని, ఆ సందర్భాలలో తాను జైలుకు వెళితే న్యాయవాదులు తనను బయటకు తీసుకువచ్చారని బండి సంజయ్ అన్నారు. కోర్టు ముందు చెట్లు తొలగించినందుకు, పాకిస్థాన్‌భారత్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ జెండాలు పట్టుకున్న వారిపై పోరాడిన సమయంలోనూ తాను జైలుకు వెళ్ళానని ఆయన గుర్తు చేశారు.

# మయన్మార్‌లో విధ్వంసం

- భూకంప ధాటికి 1644 మంది మృతి
- 5000 మందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- శిథిలాల నుంచి మృతదేహాల వెలికితీత
- కూలిన రోడ్లు, వంతెనలు.. పలుచోట్ల రాకపోకలు బంద్
- మయన్మార్‌కు అండగా ఉంటామన్న భారత్

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మయన్మార్‌లో సంభవించిన శక్తివంతమైన భూకంపం తీవ్ర విధ్వంసాన్ని సృష్టించింది. ఈ పెను విపత్తు వల్ల 1644 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 3400 మంది తీవ్రంగా గాయపడ్డట్టు మయన్మార్ సైనిక ప్రభుత్వం శనివారం ప్రకటించింది. అనేక ప్రాంతాల్లో వేల సంఖ్యలో భవనాలు నేలమట్టమయ్యాయని తెలిపింది. శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్నందున మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. మృత దేహాలు, గాయపడిన వారిని శిథిలాల నుంచి వెలికి తీస్తున్నారు. రోడ్లు, వంతెనలు కూలిపోవడంతో పలు ప్రాంతాలకు రెస్క్యూ సిబ్బంది వెళ్లలేకపోతున్నట్టు స్థానిక కథనాలు వెల్లడించాయి. మయన్మార్‌లోని రెండో అతిపెద్ద నగరమైన మండలేలో అత్యంత తీవ్రమైన నష్టం కలిగింది. అయితే శనివారం మధ్యాహ్నం మరోసారి మయన్మార్‌లో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదైంది. దీంతో అనేక ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. నిరంతర ప్రకంపనల కారణంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు మృతుల సంఖ్య 10,000 దాటే అవకాశం ఉందని ఒక యూఎస్ సంస్థ అంచనా వేసింది.

**థాయిలాండ్‌లో 10 మంది మృతి**

థాయిలాండ్‌లో సంభవించిన భూకంపం వల్ల రాజధాని బ్యాంకాక్‌లో ఓ భవనం కూలిపోవడం వల్ల 10 మంది మరణించగా, 26 మంది గాయపడ్డట్టు అక్కడి అధికారులు తెలిపారు. భూకంపం తర్వాత దేశంలో పరిస్థితి సాధారణ స్థితికి చేరుకుందని థాయ్ లాండ్ ప్రధాన మంత్రి పిటోంగ్‌టార్న్ షినవత్రా తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక భవనం మాత్రమే కూలిపోయిందని వెల్లడించారు. బ్యాంకాక్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నందున థాయ్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. నగరంలోని శిథిలాల కింద ఇంకా 40 మందికి పైగా చిక్కుకున్నట్లు భావిస్తున్నారు.

**అండగా నిలిచిన ప్రపంచ దేశాలు**

మయన్మార్, థాయిలాండ్‌లను ఆదుకునేందుకు భారత్ సహా ప్రపంచ దేశాలు ముందుకొచ్చాయి. మయన్మార్‌కు 100 మిలియన్ యువాన్ల విలువైన సహాయం అందించనున్నట్టు చైనా ప్రకటించింది. 2 మిలియన్ల డాలర్ల విలువైన సహాయాన్ని పంపనున్నట్లు దక్షిణ కొరియా తెలిపింది.

# గుడ్ మార్నింగ్ నల్లగొండ..

- సాధారణ పౌరుడిలా ప్రజల మధ్యకు
- చిన్నా పెద్దా తేడా లేకుండా అందరితో కరచాలనం
- పట్టణంలో మంత్రి కోమటిరెడ్డి సుడిగాలి పర్యటన
- ఉదయం ఎన్జీ కళాశాలలో వాకింగ్
- రోడ్లుపై ఇడ్లీ బండి టిఫిన్‌చేస్తూ ప్రజల సమస్యలపై ఆరా
- శేషమ్మ గూడెంలో ఎస్టీపీసీ ప్లాంట్ సందర్శన
- నూతన రోడ్ల నిర్మాణం, పార్కింగ్ స్థల పరిశీలన
- రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉగాది శుభాకాంక్షలు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికార హోదాకు దూరంగా ఒక్కసారిగా సాధారణ పౌరుడిలా మారిపోయారు. చిన్నా పెద్దా తేడా లేకుండా కనబడ్డ అందరితో కరచాలనం చేశారు. రోడ్డు పక్కన ఉన్న ఇడ్లీ బండిపై టిఫిన్ చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి గారు.. సాధారణ పౌరుడిలా మారడం చూసి నల్లగొండ పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నల్గొండ పర్యటనలో ఉన్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. శనివారం ఉదయం 6.00 గంటల నుంచి గుడ్ మార్నింగ్ నల్లగొండ అంటూ నల్లగొండ పట్టణం మొత్తం చుట్టేశారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలతో కరచాలనం చేస్తూ ముందుకు వెళుతున్న మంత్రి..రామాలయం కాలనీలో సువర్ణ అనే మహిళ నిర్వహిస్తున్న టీఫిన్ బండీ దగ్గర ఆగి ఇడ్లీ తినడమే కాదు.. సువర్ణకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, తనకున్న చిన్నపాటి భూమిని అధికారులు కిరికిరి పెడుతున్నారని సువర్ణ.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకురాగానే.. వెంటనే ఎమ్మార్వోను వచ్చి సువర్ణ భూసమస్యను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అంతకు ముందు ఎన్.జీ.కాలేజీ కంపౌండ్ వాల్ పక్కన స్థానికలు చెత్తవేయడం వల్ల డ్రైనేజీ మొత్తం నిండిపోయి పరిసరాలు చెత్తమయంగా ఉండటంపై మంత్రి సీరియస్ అయ్యారు. వెంటనే డ్రైనేజీ పై వాల్స్ నిర్మించి.. చెత్త నిండకుండా చూడాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. మన చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా అవసరమని.. ఇది మన ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, మంచి వాతావరణం కలిగి ఉండడానికి సహాయపడుతుందని తెలిపారు. ఆ తర్వాత లెప్రసీ కాలనీలో డ్రైనేజీ క్లీన్ చేసే సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌లో కొత్త మిషనరీ ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. అంతేకాదు, పానగల్ ఛాయ సోమేశ్వరలయం వెనక భాగం వద్ద నూతనంగా రోడ్డు ఏర్పాటు చేయడం, పార్కింగ్ స్థల పరిశీలన చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

**రాష్ట్ర ప్రజలకు మంత్రి ఉగాది శుభాకాంక్షలు**

తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసునామ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మామిడి తోరణాలు, పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. * రేషన్ కార్డున్న ప్రతీ తెలంగాణ బిడ్డకు సన్న బియ్యం అందించే సంక్షేమ కార్యక్రమం, ఉగాది పండగ సందర్భంగా నేడు సూర్యాపేటలో ప్రారంభించుకోబోతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ అమలు చేస్తూ.. పరిశ్రమల స్థాపన, ఉద్యోగ నియామకాలు, చక్కటి రహదారుల నిర్మాణంతో ప్రగతి దిశగా పరుగులుపెడుతున్న తెలంగాణ రాష్ట్రం.. ఈ నూతన సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి బాట పట్టాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరుకున్నారు. * జీవితం.. తీపి, కారం, ఉప్పు, పులుపు, వగరు, చేదు వంటి షడ్రుచుల సమ్మేళనమని సందేశాన్నిచ్చే ఉగాది పండగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.
















# అభివృద్ధి పథంలో పాలకుర్తి

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు
- సమయానికి రాని సిబ్బందిపై ఆగ్రహం
- చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు
- పల్లెలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని ప్రకటన



విశాలభారతి, పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం నాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అన్నదాతలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సమయానికి రాని వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చ ర్యలు తీసుకోవాలని కలెక్టర్, వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే పలుచోట్ల ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేయడంతో పాటు, రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.

### పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ..

పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని పరిస్థితిని నేరుగా పరిశీలించి అక్కడి నిర్వహణ, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కొంతమంది వైద్యులు, సిబ్బంది విధుల్లో హాజరుకాని పరిస్థితిని గమనించారు. ప్రజలకు సేవ చేయాల్సిన వారే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి, డ్యూటీలో గైర్హాజరైన సిబ్బంది పై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా ప్రభుత్వ వైద్య సిబ్బంది వ్యవహరించటం అసహ్యం. సమయానికి విధులకు హాజరు కావడం ప్రతి ఉద్యోగి బాధ్యత. బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవు అని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, అవసరమైన ఔషధాల సరఫరా, శానిటేషన్ మెరుగు పరచాలని అధికారులకు సూచించారు. అలాగే, మాతాశిశు విభాగాన్ని కూడా పరిశీలించి, ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ తనిఖీలో వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మండల అధికారులు కూడా పాల్గొన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది హాజరు, పనితీరు పట్ల ప్రజల్లో దీర్ఘకాలంగా ఉన్న అసంతృప్తికి ఈ ఆకస్మిక తనిఖీ ఓ సందేశంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

### పోచారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పెద్దవంగర మండలంలోని పోచారం గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారితో పాటు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు న్యాయమైన గృహావకాశం కల్పించడమే ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల శ్రేయస్సు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. పైలెట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనుంది" అని తెలిపారు.. ఇల్లు లేని పేదలకు భద్రతతో కూడిన నివాస స్థలం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఎమ్మెల్యే అన్నారు. "ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆశ కలుగుతోంది. ఇది కేవలం నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదు, అది సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక" అని పేర్కొన్నారు..
ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలనాత్మక నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వసతులతో కూడిన గృహ నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూమిపూజ అనంతరం వాస్తుశాంతి కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### కొండూరులో రోడ్డు పనులకు శంకుస్థాపన

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోని, స్థానిక రైతుల ఆకాంక్షల నెరవేరుస్తూ కొండూరు 2బీ హెచ్ కె నుండి మైలరం వరకు సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు అధికారులతో కలిసి శంకుస్థాపన చే శారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి. ఎన్నికల హామీల్లో కొండూరు గ్రామస్తులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ,ఈరోజు బిటి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారికి, మరియు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, అనంతరం ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పల్లెలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు, ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, చారిత్రాత్మకంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిది అని,అన్నారు,నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు,గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో నెరవేరుస్తాన్నాని హామీ ఇచ్చారు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని,గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కేశవపురంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

రాయపర్తి మండలం కేశవపురం గ్రామంలో సుమారు రూ.20 లక్షల అంచనా విలువ గల వ్యయంతో ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని(పల్లె ధవాఖాన) అధికారులతో కలిసి ప్రారంభించారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి. గ్రామంలో ఎమ్మెల్యే గారికి, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు, గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలలు వేసి, మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వైద్య ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని గ్రామస్తులు, ఆరోగ్య సమస్యల రీత్యా సూదుర పట్టణాలకు వైద్యం చేపించుకోలేని వారికి ,ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఎల్లప్పుడు వైద్యులు అందుబాటులో ఉండి గ్రామస్తులకు మెరుగైన వైద్యం0 అందించాలని ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి గారు కోరారు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన అందరికీ వచ్చేలా చర్యలు చేపడుతన్నాని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల ముఖ్య నాయకులు అధికారులు, వైద్యులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### గన్నారంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

రాయపర్తి మండలం గన్నరం గ్రామంలో పల్లెల అభివృద్ధికి చేయూతనిస్తూ గన్నారం గ్రామం నుండి రామారం గ్రామం వరకు రెండు కోట్లు అంచనా విలవగల బీటీ రోడ్ నిర్మాణ పనులకు అధికారులతో కలిసి,శంకుస్థాపన చేసిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి గారు మాట్లాడుతూ గ్రామస్తులకు ప్రయాణ రాకపోకలను సులభతరం చేయడానికి, మరియు పల్లెల అభివృద్ధికి చేయూతనిస్తూ రహదారులను మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు, ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమలను అమలు చేసిందని, ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా, మండల ముఖ్య నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్ గ్రామంలో..

రాయపర్తి మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నా మహబూబ్ నగర్ గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన లబ్ధిదారులకు ఎంపికైన మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల పునాది భూమి పూజ కార్యక్రమంలో,ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. అనంతరం మహబూబ్ నగర్ గ్రామంలోని ఇరవై లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పల్లె దావఖన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని,అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. మహబూబ్ నగర్ గ్రామంలోని మూపై లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కల్వర్ట్ నూ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని,అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని,గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు,లబ్ధిదారులకు ఎంపికైన ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషదాయకంగా ఉందని,అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరిగిందన్నారు,తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని ,నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మా ఇండ్లు కేటాయించడం,జరుగుతుందన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా, మండల నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









### అన్నదాతల ఆర్థికాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే

రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక విద్యుత్ ఉప కేంద్రాన్ని, అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి. అనంతరం పెరికెడు గ్రామంలో ఇరవై లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పల్లె దావఖన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని,అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు, ప్రజలకు నాణ్యతవైన విద్యుత్ అందించడానికి నూతన ఉప కేంద్రాన్ని ప్రారంభిన్నట్లు పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,రైతులకు కరెంటు కోతలు లేకుండా చూస్తుందని, ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తుందని తెలిపారు, గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్రం ఇప్పుడు విధ్వంసం నుండి వికాసం వరకు పైన ఇస్తుందని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని,గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు,అధికారులు, లబ్ధిదారులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# జల సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలి

- **కార్పొరేటర్ సుజాత నాయక్**

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

హస్తినాపురం డివిజన్లోప్రపంచ నీటి దినం సందర్భంగా వారం రోజులపాటు నీటి దినోత్సవాలు జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హస్తినాపురం ఆర్ కె ఆర్ ఎంక్లేవ్ లో జల సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ మరియు జలమండలి మేనేజర్ సత్యనారాయణ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ పాల్గొన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం కార్పొరేటర్ ర్యాలీని ప్రారంభించగా సేవ్ వాటర్ సేవ్ లైఫ్ ఇంకుడు గుంతలు నిర్మిద్దాం వర్షపు నీటిని ఒడిసి పడుదాం నీటి వృధా అరికడదాం అని నినాదిస్తూ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం జరిగిన సమావేశంలో కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి అన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలి తెలిపారు. మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి కావలసిన సాంకేతిక సలహాలు సూచనల కోసం తమ సిబ్బందిని లేదా జలమండలి సౌజన్యంతో పనిచేస్తున్న సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. ఆర్కేఆర్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ ఎస్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ జలమండలి ఆధ్వర్యంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి అన్నారు వారు గత ఐదు, ఆరు సంవత్సరాల నుండి జన సంరక్షణ పర్యావరణ పరిరక్షణ అంశాలపై నిరంతరం కృషి చేస్తుండడం అభినందనీయం అన్నారు. తమ కాలనీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ కాంగ్రెస్ నాయకులు దేరంగుల కృష్ణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జలమండలి టిఓ నర్సింగ్ రావు, అఖిల్, , కొండల్ , కిరణ్ కుమార్, లింగారెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రాజు, టెక్కీ రైడ్ వ్యవస్థాపకులు రాఘవేందర్, రామచంద్ర వర్ధన్, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి పాటుపడండి



**తుర్కయంజాల్,విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాల యజమానులు తమ ఆస్తిపన్నును సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలని రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంగేటి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తన నివాసంలో తొర్రూరులోని వాణిజ్య సముదాయాల ప్రాంగణానికి సంబంధించి రూ.73వేల ట్యాక్స్‌ను మున్సిపల్ సిబ్బందికి చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు తమ ఇంటి, వాణిజ్య పన్నులను సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అర్చన, మోహన్ పాల్గొన్నారు.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **రూ.42 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**పటాన్ చెరు,విశాలభారతి**





శర వేగంగా విస్తరిస్తున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు 12 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన విధి దీపాలను ప్రారంభించారు. అనంతరం 30 లక్షల రూపాయలతో సింఫనీ కాలనీ నుండి చిన్న వాగు వరకు చేపట్టనున్న పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములైనప్పుడే సార్థకత చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మల్లేష్ యాదవ్, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది పురస్కారాల అవార్డులను పంపిణీ చేసిన ఉప్పల

**ఎల్బీనగర్ ,విశాలభారతి:**

శ్రీ సాయి అలేఖ్య సంస్థ వ్యవస్థాపకులు ఉపద్రష్ట అరుణ అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు ఉగాది బాల గురు వందన పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొని పురస్కార గ్రహీతలను సత్కరించిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని విద్యార్థుల్లో వున్న ప్రతిభను గుర్తించి వారికి పురస్కారాలు అందజేయడం సంతోషకరం అని ఆయన అన్నారు.అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గురువులను సన్మానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గురువులు, కళాకారులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాంస వ్యర్థాలకు వేలం

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని చికెన్, ఇతర మాంస వ్యర్థాల సేకరణకు శనివారం వేలం పాట నిర్వహించారు. కమిషనర్ అమరేందర్ రెడ్డి సమక్షంలో ఈ వేలంపాట జరిగింది. వేలంపాటలో రూ.5.81లక్షలకు అజ్లాన్ ఎంటర్ ప్రైజెస్ అధినేత షబ్బీర్ ఈ కాంట్రాక్టును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు లోబడి వ్యర్థాలను స్వీకరించి, ప్రాసెసింగ్ పరిశ్రమలకు తరలించాలన్నారు, లేదంటే వేలం రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, పలు చికెన్ సెంటర్ల యజమానులు పాల్గొన్నారు.

# గీతం అధ్యాపకుడు ఆదిశేషయ్యకు లలితకళల్లో పీహెచ్ డీ

**పటాన్ చెరు,విశాలభారతి**



గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని కళలు, ప్రదర్శనా కళల విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఆదిశేషయ్య సాడే లలిత కళలలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్ డీ) పట్టా పొందారు. పంజాబ్, పగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్ పీయూ) దీనిని ప్రదానం చేసింది. 'జానపద మూలాంశాలు: ఆంధ్రప్రదేశ్ లో తోలుబొమ్మలాట కళారూపాల అభివ్యక్తి' అనే శీర్షికతో ఆయన చేసిన సంచలనాత్మక పరిశోధన, ఎల్ పీయూలోని లలిత కళల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వేశ్వరి తివారీ మార్గదర్శనంలో జరిగింది. తోలు బొమ్మల కళ గొప్ప వారసత్వం సాంస్కృతిక ప్రాముఖ్యతను అన్వేషించడానికి ఆదిశేషయ్య తన పరిశోధనను అంకితం చేశారు. ఈ సాంప్రదాయ కళను నిర్వచించే సంక్లిష్టమైన జానపద మూలాంశాలు, స్పష్టమైన కథ చెప్పే సంప్రదాయాలు, ప్రతీకాత్మక కళాత్మకతను ఆయన అధ్యయనం పరిశీలించి, దాని చారిత్రక ఔచిత్యం, కళాత్మక పరిణామంపై తాజా దృక్కోణాలను అందిస్తోంది. ఆదిశేషయ్య పీహెచ్.డీ. పట్టాను సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ సన్నీ జోస్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించి, లలిత కళల రంగానికి ఆదిశేషయ్య చేసిన సేవలను వారు ప్రశంసించినట్టు పేర్కొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు**
- **మత్తు పదార్థాల వైపు యువత వెళ్లకుండా పోలీసుల నిఘా పెంచాలి**
- **సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డీఎస్పీ రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత**

**పటాన్ చెరు,విశాలభారతి**



పటాన్ చెరు పారిశ్రామికవాడలో గంజాయి విక్రయిస్తున్న వారిపై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరావు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం పటాన్ చెరు డీఎస్పీ రవీందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు పట్టణంలోని శాంతినగర్, శ్రీనగర్ కాలనీలకు వెళ్లే సాయిబాబా గుడి, సాకి చెరువు కట్ట వద్ద గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై పోలీసులు నిఘా పెంచి, గంజాయి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, శాంతినగర్, శ్రీనగర్ కాలనీలకు వెళ్లే 40 ఫీట్ల సిసి రోడ్డులో సాయిబాబా టెంపుల్ వద్ద ప్రతి రోజు సాయంత్రం ఏడు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు 15 నుండి 20 మంది యువకులు గంటల తరబడి కార్లు, ఆటోలలో ఉంటున్నారన్నారు. శ్రీ నగర్, శాంతినగర్ కాలనీలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో గంజాయి అమ్ముతున్నట్లుగా అనుమానాలు ఉన్నాయని చెప్పారు. సాకి చెరువు కట్టపై రాత్రి వేళల్లో కార్లు పార్కింగ్ చేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, దారి పొడవునా వచ్చి వెళ్లేవారు, తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారని అన్నారు. ముత్తంగి రింగ్ రోడ్డు నుండి పోచారం నుండి ఇంద్రేశం, రామేశ్వరంబండ వెళ్లే సర్వీస్ రోడ్డులో, ముత్తంగి నుండి కర్దనూర్ వెళ్లే సర్వీస్ రోడ్డు, రుద్రారం ప్యాలెస్ హోటల్ పక్కన మెయిన్ రోడ్డు పైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

**తుర్కయంజాల్, విశాలభారతి:**

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి తవవంతు ప్రయత్నం చేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి మోహన్‌గుప్తా అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూరులో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన ఆఫీసు కార్యాలయాన్ని మోహన్‌గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని సూచించారు. అలాగే సంఘం బలోపేతానికి కార్మికులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణ, నాయకులు సుందర్, వేణుగోపాల్, దోమలపల్లి ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

- **ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**

**నర్సింహులపేట, విశాలభారతి:**

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం నాడు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దాస్రు నాయక్ అధ్యక్షతన గిరిజనుల గోర్ గోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రక్రియకు సహకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామ్ చంద్రు నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనకుల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, గిరిజనులు, స్థానిక కాంగ్రెస్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంఈఓ

**దేవరుప్పల, విశాలభారతి:**

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను దేవరుప్పుల పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ తో కలిసి ఎంఈఓ గుంటిపల్లి కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ తను చదువుకున్న పాఠశాలకు తన వంతుగా సాయం అందించడం సంతోషంగా ఉందని, నేటి బాలలే రేపటి బావి భారత పౌరులు అని, విద్యా వెలకట్టలేనిదని, విద్యకు తోడ్పాటును అందించవలసిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం మండల ఎంఈఓ గుంటిపల్లి కళావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు విద్యార్థులకు సురక్షితమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని, మండలంలోని పాఠశాలలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించేందుకు తన తనవంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం టి, రాజేందర్, దేవరుప్పుల హైస్కూల్ హెచ్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాగి స్వప్న, ఉపాధ్యాయులు వి. చంద్రశేఖర్, డి. వెంకటేష్, డి శారద, స్కూల్ చైర్మన్ కే మల్లమ్మ, మార్పు సొసైటీ జిల్లా అడిషనల్ కోఆర్డినేటర్ తోడేటి ఆంజనేయులు, గ్రామస్తులు తోటకూరి రామచంద్రు ఉప్పుల ప్రకాష్, ఉప్పుల అనిల్ కుమార్, ఫతేపురం ఫతేపురం శేఖర్, గొడిశాల శ్రీనివాస్, కారుపోతుల యకస్వామి పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

ఆదివారం,
30.03.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు, విశాలభారతి: ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో అందించే ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత కఠోరమైన ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఏర్పాటుకు 70 కోట్లు కేటాయించిందన్నారు. ముస్లిం సోదరులు ప్రతి ఏడాది రంజాన్ మాసంలో అత్యంత పవిత్రంగా ఉపవాస దీక్షలు చేస్తారని వారు కోరిన కోరికలు నెరవేరుతాయనే బలమైన ఆకాంక్ష ఉంటుందన్నారు. ఉపవాస దీక్షలో ముస్లిం సోదరులకు పండ్లు అందించి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు గంజి విజయ పాల్ రెడ్డి, చాపల బాపురెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, మెరుగు మల్లేశం,తూనం శ్రావణ్ కుమార్, బిక్షం గౌడ్, మసీద్ అధ్యక్షుడు అలీమ్, ముస్లిం సోదరులు జలీల్, షరీఫ్, అమీర్, షాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన మేరు సంఘం సభ్యులు



జనగాం, విశాలభారతి: స్టేషన్ ఘణపుర్ నియోజకవర్గం శాసనసభ్యులు కడియం శ్రీహరి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జనగాం జిల్లా మేరు సంఘం సభ్యులు, మేరు సంఘం సభ్యులు సమస్యలకు సానుకూలంగా స్పందించి ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగాం జిల్లాలో ప్రతి ఒక్క కుటుంబానికి ఒక కుట్టు మిషను, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, స్థలం కలిగిన ప్రతి మండలానికి ఒక కమిటీ హాల్, ప్రభుత్వ సహాయ సహకారాలతో తప్పకుండా నెరవేరుస్తానని అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు మండల నాయకులు మేరు సంఘం సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల, విశాలభారతి: తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నేరేడుచర్ల మండల కేంద్రంలో ఆనందోత్సహాలతో జరుపుకున్నారు. పార్టీ అభిమానులు , కార్యకర్తలు టిఎన్ టియుసి నాయకులు పాల్గొని, పార్టీ చేసిన పలు సంక్షేమ పథకాల పట్ల, ప్రజలు పలు రంగాలలో చైతన్యం పొందారంటే అది తెలుగుదేశం పార్టీ వల్లనే అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ సీనియర్ నాయకులు నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాల క్రితం అన్న నందమూరి తారక రామారావు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో స్థాపించి, కేవలం తొమ్మిది నెలల వ్యవధిలోనే అధికారంలోకి వచ్చి, దేశ చరిత్రలో నిలిచిందని అన్నారు. టీడీపీ పార్టీ రాక ముందు ప్రజాస్వామ్యం అంటే ఏంటో, రాజకీయం అంటే ఏంటో సామాన్యులకు తెలిసేది కాదని, ప్రజల హృదయాల నుండి వచ్చిన పార్టీ అని, నేడు దేశాన్ని శాసిస్తున్న పార్టీ అనీ ఎన్ టి రామారావు ఆశయ సాధనకు అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచన విధానం వల్లనే ఇన్నాళ్లు పార్టీ చెక్కు చెదరలేదని ఇంజమూరి వెంకటయ్య తెలిపారు. కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, నేరేడుచర్ల టౌన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి చందమళ్ళ వెంకన్న,కుంకు రాజేష్ చౌదరి పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ కి
# మంత్రి పదవి ఇవ్వాలి

- మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్



డోర్నకల్, విశాలభారతి: మరిపెడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షైక్. తాజుద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పదహారు నెలలు గడిచిపోతున్న, ఇప్పటి వరకు మంత్రి వర్గ విస్తరణ లో భాగంగా బంజారా జాతి నుండి ఒక్కరికి మంత్రి పదవి ఇస్తే విద్యావంతుడు స్నేహశీలి మృధుస్వభావి, నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ కు మంత్రి వర్గం లో చేర్చి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వని కోరారు.డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతం, ఇక్కడి ప్రజలు రాష్ట్రం లో సామాజిక ఆర్థిక,విద్యా రంగంలో వెనుకబ డిఉందని ఈ ప్రాంతం నుండి ఒక మంత్రి పదవి ఇస్తే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ ప్రభుత్వనికి కోరుకోవడం జరుగుతుందనీ తెలిపారు. పది సంవత్సరాలు పార్టీకోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడు వారికి మంత్రి పదవి ఇస్తే ప్రజల కష్టాలను తీరుస్తారాని,నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడనీ తెలంగాణలో 32 లక్షల మంది ఉన్న బంజారా జాతికి న్యాయం జరగాలంటే, నిత్యం జాతీ ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలనీ ప్రభుత్వంని నియోజకవర్గ ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.




# ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడం అందరి బాధ్యత

- ఆదం సంతోష్.

సికింద్రాబాద్,విశాలభారతి: ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ సంవిధాన్ కార్యక్రమం తీసుకొచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సికింద్రాబాద్ కంటేస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అదం సంతోష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి నామాల గుండులోని బిఎన్నార్ ఫంక్షన్ హాల్ లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్య వైస్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే మన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని, బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి తాకుతుందని సంతోష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అభిషేక్ ముదిరాజ్,రవి,నాయకులు ఆమర్నాథ్ గౌడ్,అనిల్,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే యశస్వినీ

దేవరుప్పల, విశాలభారతి: ధర్మాపురం గ్రామానికి చెందిన ఏడెల్లి శ్రీను కూతురు సోనీ అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లో చికిత్సపొందిననంతరం సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా వారికి ఈ రోజు పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యాశస్విని రెడ్డి సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,ధర్మాపురం గ్రామపార్టీ అధ్యక్షుడు సంగి రవికుమార్,యూత్ అధ్యక్షుడు ఎడెల్లి మధు ,సీనియర్ నాయకులు దౌపాటి రవి,దౌపాటి నరసయ్య,రామచంద్రు నాయక్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మంద అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి
- ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభం
- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

పాలకుర్తి,విశాలభారతి: రాయపర్తి మండలం, కేశవపురం గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యతనీస్తూ,గ్రామంలో సుమారు 20 లక్షల అంచనా విలువ గల వ్యయంతో ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని అధికారులతో కలిసి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ప్రధాన కూడలి వర్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులఆర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వైద్య ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గ్రామస్తులు,ఆరోగ్య సమస్యల రీత్యా సూదుర పట్టణాలకు వైద్యం చేపించుకోలేని వారికి,ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు అధికారులు, వైద్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అనాజ్ పూర్ గ్రామ రైతులకు పట్టాలు ఇవ్వాలి

- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

పెద్ద అంబర్పేట్, విశాలభారతి: అనాజ్ పూర్ గ్రామ 125 మంది రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ అనాజ్ పూర్ గ్రామ సర్వేనెంబర్, 274 ,275,276, 277,278,281లో1991,125 మందికి, అప్పటి ప్రభుత్వం,పట్టాలు ఇచ్చారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత ఆన్లైన్ తీసివేసి పాస్ బుక్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కావున స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైతులకు పట్టా పాస్ బుక్ లు ఇప్పించి, మాట నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ,బిక్షపతి, ముత్యాలు, వెంకటేష్, మహేష్, సత్తయ్య, రైతులు పాల్గొన్నారు.




# సామాజిక విప్లవకారుడు ఎన్టీఆర్

- ఓయూలో టీడిపి 43వ ఆవిర్భావ ర్యాలీ
- తెలుగు ప్రజల ఆత్మ గౌరవ సామాజిక న్యాయ 3Kరన్
- తలారి శ్రీనివాసరావు

విశాలభారతి,ఓయూ : సామాజిక న్యాయానికి కేరాఫ్ తెదేపా అని, తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఓయూ పీహెచ్డీ స్టూడెంట్ తలారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ,ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా " తెలుగు ప్రజల ఆత్మ గౌరవ సామాజిక న్యాయ " దినోత్సవం పేరిట 3K రన్ ను నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన పార్టీ అన్నారు.ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల నుండి NCC గేటు వరకు రన్ నిర్వహించారు.అనంతరం రన్ లో పాల్గొన్న క్రీడల్లోని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. రన్నర్స్ విజేతలు ఫస్ట్ ప్రైజ్ కే. కిరణ్, ఎం. ధోని, సాయి వర్ధన్, గర్ల్స్ కావేరి ,సింధు, లక్ష్మి కుమారి, వినోద్,రాజేష్, సతీష్, గెలుపొందారు. ఈ కార్యక్రమంలో తార్నాక కమ్మ సంఘం నాయకులు అడుసు,మిల్లిచిట్టి వీరయ్య, వీరమాచినేని రమేష్ బాబు, మన్నే నాగమల్లేశ్వరి, నల్లూరి శివరాం ప్రసాద్, పసల సుశీల,టి.నాగరాజు, రాజేష్, సతీష్ గౌడ్, వినోద్ ,వేమూరి.నరేష్ , నాగరాజు, రమేష్, గోపీ, తో పాటుగా సీబీఎన్ ఫ్యాన్స్, తెలుగుదేశం నేతలు, ఓయూ విద్యార్థి సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కి నిధులు ఇవ్వండి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కోరిన అనాజ్ పూర్ యాదవ సంఘం

పెద్ద అంబర్పేట్,విశాలభారతి: అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామం యాదవ సంఘ సభ్యులు శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ కి నిధులు ఇవ్వాలని కోరారు. అలాగే కమ్యూనిటీ హాల్ కి 5 లక్షలు నిధులు వెంటనే మంజూరు చేయాలని డీఈ అబ్బాస్ కి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డితో పాటు అనాజ్ పూర్ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలో ఉగాది ఉత్సవాలు




దేవరుప్పల, విశాలభారతి: మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కంకణధారణ, అనంతరం ఉగాది ప్రాముఖ్యత, షడ్రుచులు, షడ్ గుణాలు,తెలుగు నెలలు, సంవత్సరాల ప్రాముఖ్యతను తెలియచేసి ఉగాది పచ్చడి, బక్షాలు, పులిహోరా, వండి వడ్డించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పిల్లలకు ఉగాది గురించి చెడు మంచి తత్వాల గురించి తెలిసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు హెడ్మాస్టర్ అంజయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, హెచ్ఎం అంబటి అంజయ్య, టీచర్లు మాధవి, చైతన్య, సునీత, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
ఆదివారం,
30.03.2025
హైదరాబాద్
11
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily




## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపాలిటీలోని 14వ వార్డ్ లో గల వేలకుర్తి గోవింద్ చారి కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి సిఫారసు మేరకు వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 42500 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ చేతుల మీదగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తండా లక్ష్మమ్మ,సప్పిడి యాదమ్మ, విజయ,ధనమ్మ,సరిత,రేణుక, ఝాన్సీ,పారిజాతం,మమత, అండాలు, శాంతి,తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- రంజాన్ తోఫాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**కాప్రా,విశాలభారతి:** రంజాన్ పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల ఇమాం, మోజాంలకు బట్టల పంపిణీ చేశారు. ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం సోదరులు ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సమేతంగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని కోరుకుంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఐఎయూవైఎస్ఎ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**విశాలభారతి,భీమదేవరపల్లి :** ఐఎయూవైఎస్ఎ (ఇంటర్నేషనల్ అమావు జయ యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్) స్వచ్ఛంద సేవా సంస్థ 3 వ, వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను, మండలంలోని వంగర పివి రంగారావు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో పాటు హన్మకొండలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులతో కలసి, వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకులు ఎస్పీ మేస్త్రో మార్గదర్శకత్వంలో నిరంతరం సంస్థ యువత కోసం అందుబాటులో ఉంటుందని అధ్యక్షులు తిరుమలరిషి తెలిపారు. స్థానిక గీతాంజలి మహిళా కళాశాల, సెయింట్ జాన్స్ నర్సింగ్ కళాశాల అధ్యాపకుల సమక్షంలో సంస్థ లక్ష్యాన్ని వివరించి, స్వీట్స్, మ్యాగజై పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 500 మంది విద్యార్థులు మరియు సంస్థ సభ్యులు ఉత్సాహం పాల్గొన్నారు.

## ఒకే వేదికపై సన్మానం అందుకున్న గురు శిష్యులు

**విశాలభారతి,భీమదేవరపల్లి :** 'గురువును మించిన శిష్యుడు' అనే మాటను చాలామంది వినే ఉంటారు. సాధారణంగా ఈ మాటను చాలా సందర్భాల్లో ప్రయోగిస్తూ ఉంటాం. అయితే, యథాలాపంగా ఉపయోగించినా, ఇక్కడ మాత్రం గురువును మించిన శిష్యురాలు అనిపించుకుంది. ఓ శిష్యురాలు...ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నిర్వహించిన విశ్వవసు ఉగాది వేడుకల్లో భాగంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా (ప్రస్తుత మండల విద్యాధికారి) మారపల్లి సునీతా రాణి జెడ్పి హెచ్ఎస్ కొత్తకొండ అలాగే ఈ ప్రధానోపాధ్యాయురాలి శిష్యురాలైన ఉమారాణి కూడా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఒకే వేదికపై




సన్మానం అందుకున్నారు. ఒకే వేదికపై గురు శిష్యులకు సన్మానం చేయడంతో ఉమారాణి, తన గురువు సునీతా రాణి ఆశీస్సులు తీసుకొనడం, ప్రధానోపాధ్యాయురాలు సునీతా రాణి తన శిష్యురాలిని అభినందించడం, ఇది చూసిన అధ్యాపక లోకం ఆనందించడం జరిగింది.



## గల్ఫ్ భరోసా డాక్యుమెంటరీ విడుదల

- విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గల్ఫ్ కార్మికుల సాంఘిక భద్రత, సంక్షేమం,గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు గురించి ప్రవాసీ మిత్ర ప్రొడక్షన్స్ అనే సంస్థ నిర్మించిన 'రేవంత్ సర్కార్ గల్ఫ్ భరోసా' అనే మినీ డాక్యుమెంటరీని శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి విడుదల చేశారు.చిత్ర బృందం ఇటీవలే ఉత్తర తెలంగాణ లోని పలు గ్రామాలలో పర్యటించి గల్ఫ్ మృతుల కుటుంబాలను, కొందరు ప్రవాసీ కార్మికులు, నాయకుల అభిప్రాయాలను చిత్రీకరించారు. రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయం పొందిన గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యుల అభిప్రాయాలను డాక్యుమెంటరీలో పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంటరీ నిర్మాణ సహకారం అందించిన రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి,నిర్మాత గల్ఫ్ వలస వ్యవహారాల నిపుణుడు మంద భీంరెడ్డి,డాక్యుమెంటరీకి దర్శకత్వం వహించిన ప్రముఖ చలనచిత్ర దర్శకులు పి. సునీల్ కుమార్ రెడ్డి,గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు,కెమెరామెన్ పి.ఎల్.కె.రెడ్డి, ఎడిటర్ వి.కళ్యాణ్ కుమార్,సౌదీ ఎన్నారై మహ్మద్ జబ్బార్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.
- సువెన్, అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, షూ, బెల్ట్ ల పంపిణీ.



**సూర్యాపేట,విశాలభారతి:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పరిక్ష ఫ్యాడ్ ల పంపిణీ చేసే కార్యక్రమానికి కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పరిక్ష ప్యాడ్ లు, షూస్ , టై బెల్ట్ అందజేయడం హర్షణీయమని అన్నారు. స్థానిక కుడకుడ గ్రామంలోని పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా అందరూ ప్రోత్సహించాలని కోరారు. నేడు విద్య, వైద్యం ఖర్చులు పెరిగి మద్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి ఫీజుల సమస్యలు లేకుండా ఉత్తీర్ణత కలిగిన ఉపాధ్యాయులు భోధన అందిస్తున్నారని, కావున పేద మద్యతరగతి కుటుంబాల తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఇటీవల మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని కలిసినప్పుడు స్థానిక ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని గుర్తు చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్సీ, ఎంపి నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట గదిని ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, స్థానిక మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, సునీల్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సువెన్ ఫార్మా హెచ్ ఆర్ హెడ్ వెంకటరమణ, పిఆర్వో సైదులు, అక్షర రాంరెడ్డి, కాళిదాసు, పాఠశాల ఇంఛార్జ్ హెచ్ ఎమ్.కవిత తదితరులు పాల్గొన్నారు.



## పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేత

- 100 కుటుంబాలకు తోపా పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్.

**సూర్యాపేట,విశాలభారతి:** పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని తోపా అందజేసిన 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం విద్యానగర్ లో 100 ముస్లిం కుటుంబాలకు తోపా పంపిణీ చేసి వారు మాట్లాడారు పేద ముస్లిం ఇంట పండుగ వాతావరణ నింపేలా రంజాన్ తోపాను పంపిణీ చేశామని అన్నారు. పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు, బట్టలు, బియ్యం అందజేయడం ఒక ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులు అవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుడిపూడి వెంకటేశ్వర్లు, మిరియాల కృష్ణమూర్తి, మీల వంశీ, మిరియాల శివకుమార్,బెజ్జగం పని, మిట్టపల్లి రమేష్, నల్లపాటి రమేష్, మంచాల శ్రీనివాస్, బద్దం రాజిరెడ్డి, తాటిపర్తి మాధవరెడ్డి, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, బద్దం మధుకర్ రెడ్డి, ఉల్లి రామాచారి, కోసుల శ్రీనివాస్, జాకీర్ బాయ్, హబీబ్,లతీఫ్, బాబా, కుక్కడపు బిక్షం, ఇస్మాయిల్, సందీప్, అనిల్, వేణు, కార్తీక్, రసూల్, జావిద్, మేడిగా ఉమా, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శరీరదానం చేసిన విశ్రాంత ఉపాధ్యాయుడు రామానుజం నారాయణస్వామి

- కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన సదాశయఫౌండేషన్ ప్రతినిధులు
- రామానుజ పాదుపు సంఘం బాధ్యులు, బంధు మిత్రులు.

**విశాలభారతి,హనుమకొండ :** హన్మకొండ జిల్లా కొత్తూరు వీధి నివాసి విశ్రాంత ఉపాధ్యాయుడు రామానుజం నారాయణ స్వామి శనివారం అనారోగ్యంతో మరణించారు. ఆయన ఆశయం మేరకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్థివ దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీ అనాటమీ హెడ్ డాక్టర్ శశికాంత సిబ్బందికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా ప్రతినిధి కె. శంకర్రావు మాట్లాడుతూ, శరీరదాత నారాయణ స్వామి తాను ఉన్నంత కాలం ఉపాధ్యాయులుగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని, మరణాంతరం శరీర దానంతో మళ్ళీ వైద్య విద్యార్థు



లకు గురువుగా నిలిచారని కొనియాడారు. నాన్న శరీరదాన ఆశయాన్ని నెరవేర్చిన కుమారుడు, కోడలు పవన్ కుమార్ వేదవతి, కుమార్తెలు అల్లుండ్లు శ్రీదేవి కీ.శే రామకృష్ణ, విద్యాదేవిఓంకార్ , మనుమలు అనురాగ్, శశితేజ్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు ధన్యవాదాలు తెలిపారు.



## రంజాన్ ప్రార్ధనలకు ఏర్పాట్లు పూర్తి

- భీమ్‌గల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్

**బాల్కొండ,విశాలభారతి:** రంజాన్ పండుగకు కావాల్సిన ఏర్పాట్లను భీమ్‌గల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ పరిశీలించారు. శనివారం పట్టణంలోని ఈద్గా స్థలం వద్ద అంజుమన్ కమిటీ సభ్యులతో కలిసి స్థలాన్ని కమీషనర్ పరిశీలించారు.ఈ నెల 31న రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రార్ధన చేసుకునేందుకు వీలుగా ఈద్గా వద్ద ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈద్గా వద్ద శుభ్రం చేయించడంతో పాటు బ్లీచింగ్ చేయించారు. రంజాన్ రోజు ఈద్గా వద్ద టెంట్ ఏర్పాటు, మంచినీళ్ల సౌకర్యం,సౌండ్ సిస్టమ్ మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయించడం జరుగుతుందని అన్నారు.శనివారం సిబ్బందిచే శానిటేషన్ పనులను కమీషనర్ దగ్గరుండి చేయించారు .ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిరసన కార్యక్రమం నిర్వహించిన ముస్లిం సోదరులు

**బాల్కొండ,విశాలభారతి:** ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు వర్క్స్ బోర్డు భూములను ధ్వంసం చేస్తూ సివిల్ కోడ్ ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ శనివారం అంజుమన్ మదర్స కమిటీ పిలుపు మేరకు భీమ్‌గల్ పట్టణంతో పాటు మండలంలోని బాబాపూర్,బడా భీమ్‌గల్ అలాగే అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి ముస్లిం సోదరులు నమాజ్ అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అంజుఅలీ, మదర్సా కమిటీ అధ్యక్షుడు ఫహీమ్,మాజీ అధ్యక్షుడు తాహెర్ హుస్సేన్,సాదత్ అలీ, కమిటీ సభ్యులు జాహిద్ హుస్సేన్, ఆఫీసు సిరాజ్,ఆఫీస్ మోసిన్, మౌలానా జమీల్,ఆఫీస్ నజీబ్ తబ్రేజ్,జావీద్,కిసర్,సయ్యద్ మదర్సా కమిటీ సభ్యులు ముస్లింలు, మండలంలోని అన్ని మైనార్టీ మండల కమిటీ సభ్యులు,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అందుకున్న నందిపేట్ వాసి

- భౌతిక శాస్త్రంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న లంక రజినిష్

**ఆర్మూర్,విశాలభారతి:** నందిపేట మండల కేంద్రంలోని లంక రజనిష్ కు శనివారం తమిళనాడు రాష్ట్రంలోని హోసూరు పట్టణము నందు ఆసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ కల్చర్ యూనివర్సిటీ నుండి భౌతిక శాస్త్రంలో ఫోటో టెక్నాలజీ వోల్టాయిక్ రీసెర్చ్ డయోడ్ అనే అంశంపై డాక్టర్ కరాటే శ్రీనాథ్, ఆంధ్రప్రదేశ్ విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జె హరిదాస్, శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య స్వామీజీ, డాక్టర్ ఎస్ గుణశేఖరన్, డాక్టర్ బి దైవ సిగమన్



పలువురు ప్రముఖుల చేత గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా రజినిష్ మాట్లాడుతూ ఎన్నాళ్ల నుంచో తాను కళ్ళల్లో కన్న స్వప్నం నెరవేరిందని, తనకు సహకరించిన బంధుమిత్రులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా నందిపేట గ్రామంలో పలువురు రజినిష్ ను అభినందించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.